ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 29.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వస్తు సేవల ఎగుమతులను ఒక ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వెల్లడించారు.

2. నీటి లభ్యత, నేల తేమ ఆధారంగా పంటల ప్రణాళికలు రూపొందించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

3. ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా భారత్ కొత్త క్రిమినల్ చట్టాలతో న్యాయ వ్యవస్థను బలోపేతం చేస్తుందని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘువాల్ పేర్కొన్నారు.

4. ఆసియా క్రీడల్లో భారత్ 4 స్వర్ణాలు, 20 రజతాలు, 21 కాంస్యాలతో కలిపి మొత్తం 45 పతకాలతో పతక పట్టికలో 12వ స్థానంలో కొనసాగుతోంది.

----------------------------

**INDIA-UAE**

భారత్ వస్తు సేవల ఎగుమతులను **ఒక ట్రిలియన్ డాలర్లకు** చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వెల్లడించారు. ముంబైలో జరిగిన భారత్-యూఏఈ హై-లెవెల్ జాయింట్ టాస్క్ ఫోర్స్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్స్ 14వ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ....

ప్రపంచ సవాళ్లు ఎదురైనప్పటికీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు మొదటి ఆరు నెలల్లో వస్తువుల ఎగుమతులు 15 శాతానికి పైగా వృద్ధి చెందాయని తెలిపారు. భారత్-యూఏఈ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం కింద ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 100 బిలియన్ డాలర్లకు రెట్టింపు

అయిందని, 2032 నాటికి దీనిని 200 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

**BYTE - PIYUSH**

భారత్‌లో యూఏఈ ఇప్పటికే సుమారు 25 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టిందని, త్వరలో మరో 25 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిందని మంత్రి తెలిపారు. యూఏఈలో UPI వినియోగం వేగంగా పెరుగుతోందని, సైబర్ సెక్యూరిటీ, ఏఐ ఆధారిత ఆర్థిక సేవలపై సహకారం ఉంటుందని పేర్కొన్నారు.

**NSD**

-----------------------------

**SHIVRAJ-AGRI CONFERENCE**

నీటి లభ్యత, నేల తేమ ఆధారంగా పంటల ప్రణాళికలు రూపొందించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని హామీ ఇస్తూ.. రాష్ట్రాలు సమన్వయ ప్రణాళిక, శాస్త్రీయ అంచనా , క్షేత్రస్థాయి పర్యవేక్షణ ద్వారా రబీ సీజన్ ఏర్పాట్లను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో జరిగిన రెండు రోజుల జాతీయ వ్యవసాయ సదస్సు - రబీ అభియాన్ 2026లో మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల నేపథ్యంలో సాంప్రదాయ పద్ధతులకు బదులుగా డేటా ఆధారిత ప్రణాళిక, కేంద్ర-రాష్ట్ర సమన్వయం ఎంతో అవసరమన్నారు.

మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో నెలకొన్న కరువు పరిస్థితులపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో దాదాపు మూడింట రెండు వంతుల ప్రాంతం కరువు ప్రభావానికి గురైందని, రాష్ట్ర ప్రభుత్వం అక్కడ కరువును ప్రకటించిందని, అలాగే కర్ణాటక కరువు పరిస్థితులను ఎదుర్కొంటోందని చౌహాన్ తెలిపారు. వచ్చే నెల 3వ తేదీన కేంద్ర బృందం కర్ణాటకలో క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతుందని, అదేవిధంగా మహారాష్ట్రకు కూడా ఒక కేంద్ర బృందాన్ని పంపుతామని మంత్రి చెప్పారు.

**S/B – SHIVRAJ SINGH CHOUHAN**

వరి సాగు తర్వాత ఖాళీగా ఉండే భూముల్లో పప్పుధాన్య, నూనెగింజల సాగును ప్రోత్సహించాలని కోరారు. మోతాదుకు మించి ఎరువులు వాడటం వల్ల ఖర్చులు పెరగడంతో

పాటు నేల ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరించారు. పంటల పరిస్థితి, విత్తనాల వృద్ధి, తెగుళ్ల బెడద వంటి అంశాలపై ప్రతి రాష్ట్రంలోనూ పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

**NSD**

----------------------------

**DUBAI-ARJUN RAM MEGHWAL**

ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా భారత్ కొత్త క్రిమినల్ చట్టాలతో న్యాయ వ్యవస్థను బలోపేతం చేస్తుందని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ తెలిపారు యూఏఈలోని అబుదాబిలో జరుగుతున్న 15వ ఐక్యరాజ్యసమితి నేర నివారణ, క్రిమినల్ జస్టిస్ సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తు... సైబర్ నేరాలు , ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి కఠిన చర్యలు, అంతర్జాతీయ సహకారం , సకాలంలో న్యాయం అందించడం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలను వివరించారు.

ఈ సదస్సు సందర్భంగా మేఘవాల్ యూఏఈ న్యాయశాఖ మంత్రి అబ్దుల్లా బిన్ ను కలిశారు. భారత్, యూఏఈ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను, చట్టపరమైన సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై ఇరువురు చర్చించారు.

అబుదాబిలో సెప్టెంబర్ 26 న ప్రారంభమైన ఈ సదస్సు నుండి అక్టోబర్ 1 వరకు జరుగుతోంది. డిజిటల్ యుగంలో ప్రజలను, భూమిని రక్షించడం , సుస్థిర అభివృద్ధి కోసం 2030 ఎజెండాను సాధించడం అనే ప్రధాన అంశంపై ఈ సదస్సు కొనసాగుతోంది.

**NSD**

----------------------------

**NADDA- LHMC HOSPITAL**

కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి. నడ్డా నిన్న లేడీ హార్డింగ్ మెడికల్ కాలేజ్ , దాని అనుబంధ ఆసుపత్రులైన సుచేత కృపలానీ ఆసుపత్రి, కలావతి శరణ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ పురోగతిని సమీక్షించారు. ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు, ప్రత్యేక వైద్య సేవలు, వైద్య విద్య , రోగి సంరక్షణను మెరుగుపరచడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు వైద్యులు, నర్సుల నియామకం జరగాలన్నారు. కలావతి శరణ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ పడకల సామర్థ్యాన్ని 394 నుండి 894కి, ఐసీయూ పడకలను 40 నుండి

200కి పెంచే పనులను పరిశీలించారు.అనంతరం లేడీ హార్డింగ్ మెడికల్ కాలేజ్‌లోని అత్యాధునిక స్కిల్ ల్యాబ్ , కలావతి శరణ్ ఆసుపత్రిలో నూతనంగా ప్రారంభించిన లెవెల్ III-B నియోనాటల్ కేర్ సెంటర్‌ను సందర్శించి, నవజాత శిశువుల సంరక్షణ కోసం అందుబాటులో ఉన్న అధునాతన సౌకర్యాలను సమీక్షించారు.

**NSD**

----------------------------

**INDIAN NAVY- CONFERENCE**

భారత నావికాదళం రెండో ఎడిషన్ కమాండర్స్ 2026 సదస్సు ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమవుతుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో సీనియర్ నేవల్ లీడర్‌షిప్, ఆపరేషనల్, ఏరియా కమాండర్‌లు పాల్గొని సైనిక-వ్యూహాత్మక స్థాయిలో కార్యాచరణ సన్నద్ధతపై సమీక్షిస్తరని తెలిపింది.. ఈ రోజు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని నావికాదళంపై అంచనాలు, పశ్చిమాసియాలో జరుగుతున్న ఘర్షణల మధ్య ఇంధన భద్రతతో పాటు భారత్ సముద్ర ప్రయోజనాలను పరిరక్షించడంలో నావికాదళం పాత్రపై చర్చిస్తారని ఆ శాఖ తెలిపింది.

**NSD**

----------------------------

**E20 PETROL**

E20 పెట్రోల్, దిగుమతులను తగ్గించడమే కాకుండా స్వయంసమృద్ధిని పెంచుతుందని ONGC ఎక్స్ ప్లోరేషన్ డైరెక్టర్ ఓం ప్రకాష్ సిన్హా తెలిపారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఇండియా ఎనర్జీ వీక్ 2027 కార్యక్రమంలో మాట్లాడుతూ... మన దేశంలో ఇంధన అవసరాలు అత్యధికంగా పెరుగుతున్నాయని, పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో విదేశీ ఇంధన వనరులపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు దేశాలు ప్రయత్నిస్తున్నాయని సిన్హా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇంధన సమస్యలు, పరిష్కారాలపై చర్చించడానికి IEW ఒక వేదిక అని వెల్లడించారు.

**NSD**

----------------------------

**SC - E TRAFFIC CHALLAN’S**

ట్రాఫిక్ పెండింగ్ ఈ-చలాన్ జరిమానాల వసూళ్లను రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు విద్యుత్ బిల్లులతో అనుసంధానించడాన్ని పరిశీలించాలని సుప్రీంకోర్టు సూచించింది. జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ కె.వి. విశ్వనాథన్ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. పెండింగ్ చలాన్లు క్లియర్ అయ్యే వరకు వాహన రిజిస్ట్రేషన్ రెన్యూవల్స్, ఓనర్షిప్ బదిలీలు, ఫిట్‌నెస్, పీయూసీ సర్టిఫికెట్లు , డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్‌లను నిలిపివేయాలని కోర్టు సూచించింది. అలాగే పరివాహన్ పోర్టల్‌లో చెల్లించని చలాన్‌లు ఉన్న వాహనాలను బ్లాక్‌లిస్ట్ చేయడం, పదే పదే ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని పేర్కొంది.

**NSD**

-----------------------------

**FAST TAG- ANNUAL PASS**

జాతీయ రహదారులు, ఎక్స్ ప్రెస్‌వేలపై సులభమైన, పొదుపుతో కూడిన ప్రయాణాన్ని అందించడంలో **FAST TAG- ANNUAL PASS** కు ప్రైవేట్ వాహన యజమానుల నుండి ఆదరణ పెరుగుతోందని రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది. గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభించిన ఈ Pass కోటి జారీ మైలురాయిని దాటిందని దీనివల్ల తరచుగా ఫాస్టాగ్ రీచార్జ్ చేసుకోవాల్సిన అవసరం ఉండదని, 3,075 రూపాయల ఒకేసారి రుసుము చెల్లించి ఒక సంవత్సరం పాటు లేదా 200 టోల్ ప్లాజా క్రాసింగ్‌ల వరకు దీనిని ఉపయోగించుకోవచ్చని తెలిపింది.

**NSD**

-----------------------------

**IMD-WEATHER**

అండమాన్ నికోబార్ దీవులు, అసోం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి , కారైకాల్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. అలాగే, మహారాష్ట్ర, తమిళనాడు, పుదుచ్చేరి , కారైకాల్‌లోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మాహే, కొంకణ్, గోవా , ఒడిశాలోని కొన్ని ప్రాంతాలలో ఇదే విధమైన వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని తెలిపింది.

**NSD**

-----------------------------

**MORN. ASIAN GAMES**

జపాన్‌లోని ఐచి-నగోయాలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో 2026లో భారత్ 4 స్వర్ణాలు, 20 రజతాలు, 21 కాంస్యాలతో కలిపి మొత్తం 45 పతకాలతో పతక పట్టికలో 12వ స్థానంలో కొనసాగుతోంది. పతకాలు సాధించిన క్రీడాకారులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో క్రీడాకారులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

పురుషుల జావెలిన్ త్రోలో యశ్‌వీర్ సింగ్ రజతం, రోహిత్ యాదవ్ కాంస్యం సాధించారు. పురుషుల లాంగ్ జంప్‌లో మురళీ శ్రీశంకర్ రజతం కైవసం చేసుకున్నారు. అలాగే, పురుషుల 1,500 మీటర్లలో గుల్వీర్ సింగ్ రజత పతకం సాధించారు.

షూటింగ్‌లో మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో ఇషా సింగ్ రజత పతకం గెలుచుకున్నారు. మహిళల 5,000 మీటర్ల పరుగులో పారుల్ చౌదరి, 400 మీటర్ల హర్డిల్స్‌లో విత్య రామ్‌రాజ్ కాంస్య పతకాలు సాధించారు. కురాష్ మహిళల 78 కేజీల విభాగంలో పింకీ బల్హారా కాంస్యం గెలుచుకున్నారు.

మరోవైపు, వర్షం కారణంగా అఫ్ఘానిస్తాన్‌తో జరగాల్సిన క్వార్టర్ ఫైనల్ రద్దు కావడంతో భారత పురుషుల క్రికెట్ జట్టు మ్యాచ్ ఆడకుండానే సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించింది.

**NSD**

-----------------------------

**SJ** **MP-I**

**29-09-2026**

**INDIA-UAE**

India has set an ambitious target of raising its total exports of goods and services from 863 billion dollars last year to one trillion dollars this year. Union Minister of Commerce and Industry Piyush Goyal said merchandise exports have grown by more than 15 per cent in the first six months of the current financial year, despite global challenges.

Addressing the media after the 14th meeting of the India-UAE

High-Level Joint Task Force on Investments in Mumbai yesterday, Mr Goyal said bilateral trade has doubled to around 100 billion dollars under the India-UAE Comprehensive Economic Partnership Agreement. The two countries now aim to take it to 200 billion dollars by 2032.

**(S/B- PYUSH GOYAL)**

The Minister said the UAE has already invested about 25 billion dollars in India and has indicated intent to invest another 25 billion dollars soon, with a long-term investment target of 100 billion dollars.

On fintech, the Minister noted that UPI use in the UAE is growing rapidly and cooperation will focus on cybersecurity, AI-based financial services and startups, with good investment potential from the UAE.

Mr Goyal said the India-UAE FTA, concluded in less than 90 days, set a global benchmark and reflects the strong trust between the two nations.

**<><><><>**

**C PRARTHANA/ MUMBAI/ MAIL/0414/hrs**

**SANJIO::RZ** **EP-II**

**28-09-2026**

**DUBAI-ARJUN RAM MEGHWAL**

Union Minister of State for Law and Justice Arjun Ram Meghwal today addressed the 15th United Nations Congress on Crime Prevention and Criminal Justice in Abu Dhabi, UAE. In his address, the Minister highlighted India’s efforts towards digital justice, stronger measures to combat cybercrime and terrorism, enhanced international cooperation and timely delivery of justice. The Union Minister also briefed the participating delegates on reforms undertaken through India’s new criminal laws and the country’s commitment to strengthening the criminal justice system in accordance with global standards.

On the sidelines of the event, Shri. Meghwal also met UAE’s Minister of Justice Abdullah Sultan bin Awad Al Nuaimi. The two sides discussed ways to further strengthen legal cooperation between India and the UAE.

The UN Congress on Crime Prevention and Criminal Justice also called the ‘UN Crime Congress’ is the world's largest and most diverse gathering of policy-makers, practitioners, academia, intergovernmental organizations and civil society in the field of crime prevention and criminal justice. It is organised by the United Nations Office on Drugs and Crime (UNODC) - the UN agency mandated to assist Member States in combating illicit drugs, transnational organised crime, corruption and terrorism, while strengthening

criminal justice and the rule of law. The 15th Crime Congress is being held in Abu Dhabi 26 September to 1 October 2026 under the overall theme "Accelerating crime prevention, criminal justice and the rule of law: protecting people and planet and achieving the 2030 Agenda for Sustainable Development in the digital age".

**<><><>**

**MANISH SHIVA/ DUBAI/ MAIL/ 2035**

**SJ** **MP-I**

**29-09-2026**

**SHIVRAJ-AGRI CONFERENCE**

Union Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan has called upon states to complete preparations for the Rabi season through coordinated planning, scientific assessment and close field-level monitoring. Addressing the two-day National Agriculture Conference - Rabi Campaign 2026 in New Delhi , Mr Chouhan said that amid climate change, erratic rainfall and water constraints, food security and higher farm incomes would require data-driven planning and stronger Centre-State coordination rather than conventional approaches.

Expressing concern over drought conditions in Maharashtra and Karnataka, Mr Chouhan said nearly two-thirds of Maharashtra has been affected and the State has declared drought, while Karnataka is also facing drought-like conditions. He said a Central team will undertake a ground assessment in Karnataka on the 3rd of next month, while a Central team would also be sent to Maharashtra. The Minister assured that the Central Government stands firmly with farmers during the difficult situation. He also said that Maharashtra, Karnataka, Telangana and Andhra Pradesh would need crop plans based on water availability and soil moisture. Separate strategies should be prepared for rainfed and irrigated areas.

Mr Chouhan urged states to promote pulses and oilseeds, particularly in areas that remain fallow after paddy cultivation. He also emphasized on balanced use of fertilizers, noting that excessive application raises cultivation costs and can affect soil health. He also suggested weekly monitoring in every state of crop conditions, sowing progress, germination, pest and disease attacks and market prices. He said real-time information would enable authorities to identify emerging problems and take corrective action

without delay.

**<<<>>>CB/ PRIYA/0556/HRS**

**SJ** **MP-II**
**29.09.26**

**MORN. ASIAN GAMES**

India continued its impressive medal-winning run at the Asian Games 2026 in Aichi-Nagoya, Japan, with athletes and shooters adding several medals to the country's tally.

In athletics, India secured a double podium finish in the men's javelin throw. Yashvir Singh won the silver medal with a personal-best effort of 85.72 metres, while Rohit Yadav claimed bronze with a throw of 84.35 metres.

In the men's long jump, Sreeshankar Murali secured the silver medal with a best effort of 8.07 metres. Gulveer Singh also added another silver to his tally after finishing runner-up in the men's 1,500 metres. He had earlier won silver in the men's 10,000 metres.

In shooting, Esha Singh won silver in the women's 25-metre pistol individual event. The 21-year-old Indian shooter finished second with a score of 38 points.

Parul Chaudhary secured her second bronze medal of the Games in the women's 5,000 metres, having earlier finished third in the women's 3,000-metre steeplechase.

Vithya Ramraj also claimed bronze in the women's 400-metre hurdles, setting a new national record in the process. She clocked a personal best of 54.75 seconds to finish third.

India added another bronze in Kurash, with Pincky Balhara finishing third in the women's under-78kg category.

Meanwhile, the Indian men's cricket team advanced to the semi-finals without taking the field. Their quarter-final against Afghanistan was abandoned due to inclement weather in Aichi-Nagoya.

Currently, India are currently 12th in the Asian Games medal standings, with a total of 45 medals comprising four gold, 20 silver and 21 bronze.

**<><><>**
**VIKAS/NET/CB/0526**

**SKS NP-I**
**28-09-2026**

**PREZ WISHES**

President Droupadi Murmu has congratulated Yashvir Singh on winning the Silver Medal and Rohit Yadav on securing the Bronze Medal in the Men's Javelin Throw at the Asian Games 2026. In a social media post, President Murmu noted that a double podium finish is a proud moment for Indian athletics. She said that Yashvir's personal best makes the achievement even more special.

**NISHA/PRIYA/2140 HRS**

**SKS NP-I**
**28-09-2026**

**PM-ASIAN GAMES**

Prime Minister Narendra Modi congratulated javelin thrower Yashvir Singh on winning the Silver with a personal best and Rohit Yadav on bringing home the Bronze meda at the Asian Games. Sharing a thread on a social media platform, Mr Modi extended best wishes to Parul Chaudhary on winning bronze in the Women's 5 thousand metres. He also conveyed best wishes to Gulveer Singh on winning the Silver in the Men's 15 hundred metres. Mr Modi noted that Gulveer's achievement becomes more special as it was a personal best.The Prime Minister also congratulated Vithya Ramraj on claiming the Bronze medal in the Women's 4 hundred metres hurdles. He wished that Vithya keep scaling new heights of success in the times to come: Further, Mr Modi congratulated Murali Sreeshankar saying that his leap earned him a place on the Men's Long Jump podium. The Prime Minister extended his best wishes to all the athletes for their future.<>

**PRIYA/2141 HRS**

**SANJIO** **EP-I**
**28-09-2026**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall tomorrow over parts of Andaman and Nicobar Islands, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura, South Interior Karnataka and Tamil Nadu Puducherry and Karaikal. The weather department also predicted thunderstorms and lightning conditions tomorrow in parts of Madhya Maharashtra, Tamil Nadu, Puducherry and Karaikal. Similar weather conditions are also expected tomorrow at places over Andhra Pradesh, Interior Karnataka, Kerala, Mahe, Konkan, Goa and Odisha.

**<<<>>> PRIYA/ 2037**

**SANJIO** **EP-I**
**28-09-2026**
**NADDA- LHMC HOSPITAL**

Union Health and Family Welfare JP Nadda today reviewed the progress of Lady Hardinge Medical College (LHMC) and its associated hospitals, Sucheta Kriplani Hospital and Kalawati Saran Children's Hospital, with a focus on strengthening healthcare infrastructure, specialised clinical services, medical education, research and patient care. Addressing the review meeting, Mr Naddu Nadda emphasised that the ongoing and upcoming projects at LHMC and its associated hospitals must be planned with a patient-centric and future-oriented approach, keeping evolving medical requirements at the core. He stressed that planning and design should draw upon the expertise and best practices of leading institutions in the relevant fields, while ensuring high quality of construction and strict monitoring of project timelines. The Minister called for timely escalation of issues requiring approvals and clearances to the Ministry and emphasised that infrastructure expansion and recruitment of nurses, doctors and other healthcare professionals must progress concurrently.

During the review meeting, Mr Nadda was apprised of the ongoing augmentation of Kalawati Saran Children's Hospital. The project envisages increasing the hospital's total bed capacity from 394 to 894 beds, ICU capacity from 40 to 200 beds and the number of Operation Theatres from 4 to 12. The Health Minister visited the state-of-the-art Skill Lab at Lady

Hardinge Medical College. The lab is a comprehensive multidisciplinary simulation-based training facility that provides hands-on and competency-based learning in a safe and controlled environment. Mr Nadda also visited cently functional Augmented Level III-B Neonatal Care Centre at Kalawati Saran Children's Hospital and reviewed the advanced facilities available for newborn care.

**<<<>>> SHIVANG/2029**

**SJ** **MP-I**
**29-09-2026**

**E20 PETROL**

Director exploration of ONGC, Om Prakash Sinha said E20 petrol can significantly reduce imports and substantially increase self-reliance. Mr Sinha was speaking at the curtain raiser for India Energy Week (IEW) 2027 organised at the ONGC Institute of Reservoir Studies in Ahmedabad. He said E20 petrol is a challenge, but with technology there will also be a solution. Mr Sinha said India has the world's highest incremental energy requirement, which makes IEW an important platform to discuss energy-related requirements, problems and solutions. He said countries are trying to reduce their dependence on foreign sources amid the war in West Asia.

**SHIWAM KUMAR/PTI/0444 HRS**

**SJ::SUMIT** **MP-I**
**29.09.2026**

**INDIAN NAVY- CONFERENCE**

Indian Navy will host second edition of commanders' conference 2026 in New Delhi from today. Ministry of Defence said that the three day conference will provide an avenue for senior naval leadership, including outstation Operational and Area Commanders. It will undertake a comprehensive review of operational preparedness at the military-strategic level and engage with senior government functionaries through an institutionalised mechanism. The Ministry said that the conference will be pivotal in underscoring Indian Navy's contribution towards safeguarding India's maritime interests, including Security of Energy amidst the ongoing conflicts in West Asia. On the Opening Day of the conference, Defence

Minister Rajnath Singh will share his vision and guidance on national maritime perspectives and expectations from Indian Navy. The Chief of the Defence Staff and the Chief of the Army Staff will also engage with Naval Commanders to foster tri-Services synergy and integration.

**<<<>>>CB/SHIVANG/PRIYA/0505**

**SJ** **MP-I**
**29-09-2026**

**SC - E TRAFFIC CHALLAN'S**

The Supreme Court has suggested that states and Union Territories consider linking unpaid traffic e-challan fines with electricity bills to improve recovery of outstanding penalties. A Bench of Justices J.B. Pardiwala and K.V. Viswanathan said issuing e-challans alone would serve little purpose unless effective recovery mechanisms are put in place. The Court also suggested withholding vehicle registration renewals, ownership transfers, fitness and PUC certificates, and driving licence renewals until pending challans are cleared. It further suggested blocklisting vehicles with unpaid challans on the Parivahan portal and random checks, including possible vehicle impounding in cases of persistent default. The Court asked amicus curiae, senior advocate Gaurav Agarwal, to prepare a chart on the directions issued, timelines for implementation and their current status. The issue of poor recovery of e-challan fines had also come before the Court in 2023. At that time, government data showed that only 7.61 per cent of fines imposed through e-challans, amounting to over 3,877 crore rupees, had been recovered.

**SHIWAM KUMAR/IANS/0444 HRS**

**SJ::SUMIT** **MP-I**
**29.09.2026**
**FAST TAG- ANNUAL PASS**

The FASTag Annual Pass has crossed the significant milestone of one crore passes issued after its launch on 15th August last year. The Ministry of Road Transport and Highways said that the milestone reflects growing acceptance of the Annual Pass among private vehicle owners for providing a seamless and economical travel option on the National Highways and Expressways. It said that the pass is applicable on about more than one thousand fee plazas on National Highways and National Expressways which

eliminates the need to frequently recharge FASTag through one-time fee payment of three thousand seventy five rupees for one year validity or 200 toll plaza crossings.

**<<<>>>CB/SHIVANG/BHANU/0508**